MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
ఆదివారం 05-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## అందుబాటులో వైద్యం ప్రభుత్వాల బాధ్యత

- 80% వైద్యం కార్పొరేట్, ప్రైవేట్ చేతుల్లో..
- ఆకలి సూచీలో 123 దేశాల్లో 102వ స్థానం
- 18 శాతం ఫార్మా కంపెనీల పైనే ప్రభుత్వ నియంత్రణ
- బీవీకే - సీపీఐ (ఎం) ఖమ్మం 2 టౌన్ కమిటీ మెగా మెడికల్ క్యాంపు సభలో డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు
- బీపీ, షుగర్ నెల నెల ఉచిత మెడికల్ క్యాంపు దశాబ్ద కాలం పూర్తవుతున్న సందర్భంగా మెగా వైద్య శిబిరం సక్సెస్

2లో



## మొండి బకాయిలను వసూలు చెయ్యడమే నేను చేసిన తప్పు...!

- కక్షసాధింపుతో పచ్చి అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారు
- శ్రీనిధి రికవరీ శాతం 18 నుంచి 85 శాతానికి పెంచింది
- రికవరీలు పారదర్శకంగా అమలు చేస్తున్నందుకు దుష్ప్రచారాలు చేస్తున్నారు
- విలేకరుల సమావేశంలో వివోఏ ముత్యాల సరిత, వివిధ సంఘాల సభ్యులు వెల్లడి

3లో

## సర్పంచ్ దురుసు ప్రవర్తన

- ఆవేదన వ్యక్తం చేసిన సొంత పార్టీ కార్యకర్త
- వాటర్ లీకేజ్, బోరు మరమ్మతులకై గ్రామ సభలో విజ్ఞప్తి
- నిర్లక్ష్యపు ధోరణిలో సర్పంచ్ సమాధానం : దాసరి సాగర్
- పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశామని ఆవేదన





2లో

## ఘనంగా పున్నం యాదగిరి జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 04(క్రైమ్ మిర్రర్ ):** నారాయణపురం గ్రామపంచాయతీ కరోబార్ పున్నమ్ యాదగిరి & పోలోజు వెంకటాచారి ల జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వనస్థలిపురం పిస్తా హౌస్ హోటల్లో పున్నం యాదగిరి, వెంకటాచారి లా మిత్రుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా తెలిపారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి ఘనంగా సత్కరించారు. యాదగిరి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బద్దుల మల్లేష్ యాదవ్, వందనము నగేష్, సుర్కంటి రాజు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉబ్బు యాదగిరి, మహేష్, ఊదరి శంకర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాక్షేమమే నా ధ్యేయం : ఎరవెల్లి విలాస్ రావు

- అసత్య ఆరోపణలతో తమపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి
- నాటి సేవలు నేటికీ చిరస్మరణీయం : విలాస్ రావు
- ఆరోపణలు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలి : మాజీ సర్పంచ్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** అసత్య ఆరోపణలు ప్రజాస్వామ్యానికి, సామాజిక ప్రశాంతతకు హానికరం అని, ప్రజలు వాస్తవాలను గ్రహించి తమను ఆదరిస్తారని అంబట్ పల్లి మాజీ సర్పంచ్ ఎరవెల్లి విలాస్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదికగా తనపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారణమైనవని రాజకీయ లబ్ధి కోసమే తమపై ఆరోపణ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని 'క్రైమ్ మిర్రర్' కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో అంబట్ పల్లి మాజీ సర్పంచ్ ఎరవెల్లి విలాస్ రావు స్పష్టం చేశారు. అంబట్ పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో తాము ఎంతగానో కృషి చేశామని ప్రకృతి విపత్తుల సమయంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవలు అందించామని అన్నారు. గత పాలనలో గ్రామంలో వైకుంఠధామం, డంపింగ్ యార్డు, సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తే ఇప్పుడు ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్మూలన, ప్రజలకు త్రాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల పునరుద్ధరణ లాంటి అనేక అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామీణ ప్రజలకు అందించామని స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో తాము ఎంతగానో కృషి చేశామని, నాటి సేవలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా తమపై ఆరోపణలు చేయకుండా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో న్యాయపరంగా చట్టపరంగా ఆరోపణలు నిరూపించే ప్రయత్నం చేయాలే గాని ప్రజలను తప్పుదోవ పట్టించే ధోరణి మానుకోవాలని హితవుపలికారు. అభివృద్ధి పనుల విషయంలో నిజా నిజాలు తెలుసుకోకుండా, రాజకీయ దురుద్దేశంతో చేసే విమర్శలకు ప్రజలు ఆమోదం తెలపబోరని పేర్కొన్నారు.

# సర్పంచ్ దురుసు ప్రవర్తన

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ సర్పంచ్ తనపై దురుసుగా ప్రవర్తించిందని సొంత పార్టీకి చెందిన కార్యకర్త ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళితే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాసరి సాగర్ తమ కాలనీలో వాటర్ ట్యాంక్ వద్ద వాటర్ లీకేజ్ సమస్య ఉండటూ దాని వల్ల పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మరియూ తమ కాలనీలో గతంలో ఏర్పాటు చేసిన బోర్ రిపేరులో ఉందని దానిని మారమ్మత్తు చేస్తే రానున్న వేసవికాలంలో కాలనీ వాసులకు త్రాగునీటి సమస్య పరిష్కరించబడుతుందని సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామసభలో విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి దాసరి సాగర్ వివరణ కోరగా గ్రామ సర్పంచ్ తనపై దురుసుగా ప్రవర్తించింది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు నచ్చిన సమయంలోనే సమస్యలు పరిష్కరిస్తామంటూ నిర్లక్ష్య దోరణిలో సర్పంచ్ సమాధానం ఇవ్వడం చాలా బాధాకరణ విషయమని అన్నారు. పాలకవర్గం ఏర్పాటై రెండు నెలలు దాటిన ఎలాంటి నూతన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించకపోవడం సర్పంచి నిర్లక్ష్యపు పాలనకు అద్దం పడుతుంది అని అన్నారు. ఇకనైనా గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీపై ఎగిరిన గులాబీ జెండా!

**చైర్మన్‌గా సంధ్యారాణి, వైస్ చైర్మన్‌గా సరిత ఎన్నిక.. కాంగ్రెస్ కౌన్సిలర్ల గైర్హాజరు**



**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 4 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో ఎంతో ఉత్కంఠ రేపిన క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఎట్టకేలకు ముగిసింది. హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం నిర్వహించిన ఈ ఎన్నికలో బీఆర్ఎస్,సిపిఐ కూటమి విజయకేతనం ఎగురవేసింది. మున్సిపల్ చైర్మన్‌గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన గోడిసల సంధ్యారాణి, వైస్ చైర్మన్‌గా సిపిఐ పార్టీకి చెందిన మిట్టపల్లి సరిత ఎన్నికయ్యారు

**హైకోర్టు జోక్యంతో ఎన్నిక..**

గత ఫిబ్రవరిలో జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార సమయంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఎన్నిక రెండుసార్లు వాయిదా పడింది. బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించడంతో, కోర్టు ఆదేశాల మేరకు పటిష్ట బందోబస్తు మధ్య శనివారం ఎన్నిక నిర్వహించారు.

**పంతం నెగ్గించుకున్న బాల్క సుమన్**

మున్సిపాలిటీలో మొత్తం 22 మంది కౌన్సిలర్లు ఉండగా బీఆర్ఎస్,సిపిఐ కూటమికి 14 మంది బలం ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఏడుగురు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉన్నారు. సంఖ్యాబలం తమకే ఉన్నా, అధికార పార్టీ అక్రమ కేసులు బనాయిస్తోందని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన కౌన్సిలర్లను సుమారు 50 రోజుల పాటు క్యాంపులో ఉంచారు. చివరకు అనుకున్నట్టుగానే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడంతో, ఈ విజయం సుమన్ వ్యక్తిగత పంతానికి నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**కాంగ్రెస్ డుమ్మా.. పోలీసుల భారీ బందోబస్తు**

అయితే, ఈ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. తమకు పూర్తిస్థాయి మెజారిటీ లేకపోవడంతో, అనవసర గొడవలకు తావు ఇవ్వకూడదని భావించి మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాలతో వారు ఎన్నికకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోలీసులు మున్సిపల్ కార్యాలయం వద్ద భారీగా మోహరించారు.విజయం అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. ప్రజాస్వామ్యం గెలిచిందని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు తమ వైపే ఉన్నారని ఎన్నికైన చైర్మన్ సంధ్యారాణి పేర్కొన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన దయ్యాల బాలరాజు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.వారి కుటుంబ సభ్యులు భార్య దయ్యాల స్వరూప ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.ఆమె పని చేస్తేనే గాని ఇల్లు గడుస్తుంది భర్త చనిపోయినప్పటి నుండి ఆ కుటుంబం చాలా ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతూన్నారని సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తమ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి10,000/పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు సాయినియాదగిరి,బి ఆర్ఎస్ నాయకులు పల్సం రాజు,వార్డు మెంబర్ కొడె కృష్ణ,ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగివున్న ట్రాక్టర్ ను ఢీకొన్న బైక్ .వ్యక్తికి తీవ్రగాయాలు



**నల్లగొండ క్రైమ్ మిర్రర్ :** ఆగివున్న ట్రాక్టర్ ను బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు అయిన సంఘటన నల్లగొండ జిల్లా చండూరు లో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళ్తే చండూరు కు చెందిన నీలకంఠ తండ్రి రాజు చండూరు లోని శివాజీ నగర్ కు వెళ్తున్న క్రమంలో ఆగివున్న ట్రాక్టర్ ను ఢీకొట్టాడు.. ఈ సంఘటనలో ఎడమ చేతి మణికట్టు భాగంలో విరిగిపోయింది.. అటుగా వెళ్తున్న వ్యక్తులు గమనించి 108 కి సంచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది మెరుగయిన చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు..108 టెక్నీషన్ గుంటి రమేష్,పైలెట్ గాలిబ్, అటెండర్ లోకేష్ ఉన్నారు..

# తెలంగాణ జాగృతి లో భారీ చేరికలు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట జిల్లా నుంచి తెలంగాణ జాగృతిలో భారీ చేరికలు జరుగుతున్నాయి, తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు జాగృతి సూర్యాపేట అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి,రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్ సమక్షంలో జాగృతి లోచేరారు. హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి కండువాలు కప్పి నాయకులను ఆహ్వానించారు. జాగృతిలో చేరిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మందడి సోమిరెడ్డి, బీజేపీ జిల్లా నేత ఉప్పలాచారి,బీఆర్ఎస్ జిల్లా మహిళా నేత జ్యోతిరెడ్డి, నాగమణి , మాజీ జడ్పీటీసీ బాలాజీ నాయక్, సతీశ్, శ్యామ్ నాయక్, లతో పాటు వందమంది నాయకులు జాగృతి లో చేరగా అందరిని ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి ప్రకటించారు. జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 4 (క్రైమ్ మిర్రర్)** రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ కమిటీ అధ్యక్షుడు రెవరెండ్ టి. ప్రభుదాస్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక రాజీవ్ చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో వివిధ క్రైస్తవ సంఘాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజీవ్ చౌక్ నుంచి భగత్ సింగ్ నగర్, సూపర్ బజార్, రామాలయం చౌరస్తా మీదుగా సి.ఎస్.ఐ చర్చ్ వరకు పరుగు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు "ఎవరికోసం పరుగు, యేసు కోసం పరుగు" అంటూ నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో పాస్టర్లు యేసు ప్రభువు పునరుత్థాన సందేశాన్ని వివరించారు. సమాజంలో ప్రేమ, శాంతి, సేవా భావాలు



పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ బీమా సామ్యూల్, సెక్రటరీ రెవరెండ్ టి. రాము జాషువా, ట్రెజరర్ పాస్టర్ రవి రఘుయెల్‌తో పాటు పలు సంఘాల పాస్టర్లు, కమిటీ సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

# కోటేశ్వరరావుపల్లెలో వైద్య శిబిరం అసంక్రమణ వ్యాధులపై అవగాహన

**మందమర్రి ఏప్రిల్ 4 (క్రై మిర్రర్):** ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శనివారం కోటేశ్వరరావుపల్లె గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. అసంక్రమణ వ్యాధుల నియంత్రణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ విష్ణు తేజ ఆధ్వర్యంలో సిబ్బంది సిహెచ్ వెంకటేశ్వర్లు, సిహెచ్ లక్ష్మణ స్వామి, విజయలక్ష్మి, మంజుల తదితరులు ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుని తగిన సూచనలు చేశారు. జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి అనిత ఆదేశాల మేరకు మారుమూల గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీవనశైలి మార్పుల వల్ల వచ్చే బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం అవసరమన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఓఆర్ఎస్, గ్లూకోజ్ వంటి ద్రవాలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొండి బకాయిలను వసూలు చెయ్యడమే నేను చేసిన తప్పు..!



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** మహిళా స్వయం సహాయక సంఘాల రికవరీలను మెరుగుపరిచే క్రమంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో కొంతమంది అసంతృప్తి వ్యక్తులు కావాలని తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన వివోఏ ముత్యాల సరిత ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నల్గొండ జిల్లా, వేములపల్లి మండలము లక్ష్మీదేవిగూడెం గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తన ఆవేదనను వెళ్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సరితా మాట్లాడారు...గ్రామంలోని మహిళల స్వయం సహాయక సంఘాల రికవరీలను మెరుగుపరిచే క్రమంలో తాను కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవడంతో కొంతమంది అసంతృప్తి వ్యక్తులు కావాలని తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని పేర్కొన్నారు. మొండి బకాయిలను వసూలు చేయడం తప్ప తనవద్ద ఎలాంటి అక్రమాలు లేవని స్పష్టం చేశారు.

**నా పై, అధికారుల పై పచ్చి అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారు..**

నేను సిసి పి గోపి సార్‌కు లంచం ఇచ్చినట్లు, ఆమనగల్లు, లష్మిదేవిగూడెం సర్పంచులు నాకు సపోర్ట్ చేస్తున్నట్లు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఖండించారు. అలాగే గతంలో పనిచేసిన పిచ్చమ్మ మేడం, రమణయ్య సార్‌ల ట్రాన్స్‌ఫర్‌ను తానే చేయించిందని ప్రచారం చేయడం అవాస్తవమని తెలిపారు. ఒక సాధారణ వివోఏగా అలాంటి అధికారాలు తనకు లేవని ఆమె స్పష్టం చేశారు. ఇకపోతే లీడర్లకు ఓటు వేయమని ఒక్కొక్కరికి రూ. 10,000 ఇచ్చినట్లు చేస్తున్న ఆరోపణలు కూడా పూర్తిగా అబద్ధమని పేర్కొన్నారు. అదేవిధంగా కోడి పిల్లలు అమ్ముకున్నట్లు ప్రచారం చేయడం కూడా అసత్యమని ఆమె మండిపడ్డారు.

**శ్రీనిధి రికవరీ శాతం 18 నుంచి 85 శాతానికి పెంచింది...**

ఈ సందర్భంగా వివిదా సంఘం సభ్యులు,అధ్యక్షులు ఇటీవల జరిగిన పరిణామాలను వివరించిన మాట్లాడారు... గత రెండు రోజుల క్రితం అధికారుల సమక్షంలో విచారణ నిర్వహించి, సంఘాల అధ్యక్షుల ద్వారా ఓటింగ్ చేపట్టారని చెప్పారు. ఆ ప్రక్రియలో వివోఏ ఎలాంటి తప్పు చేయలేదని అధికారులు నిర్ణయించి, మళ్లీ వివోఏ గా సరితాను నియమించి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మొత్తం 35 సంఘాలు ఉండగా అందులో సంపూర్ణంగా 22 సంఘాలు పని చేస్తున్నాయి అయితే ఈ సమావేశంలో 17 సంఘాలు తనకు మెజార్టీ మద్దతు తెలిపాయని, అదే రోజు అధికారుల సమక్షంలోనే తాను మళ్లీ ఏకగ్రీవంగా కొనసాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. తనపై కక్షసాధింపుగా కొంతమంది కావాలని మీడియా, పత్రికా విలేకరుల ముందు తప్పుగా మాట్లాడుతున్నారని వారు ఆరోపించారు. రికవరీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నప్పటికీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం బాధాకరమని సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముత్యాల వెంకటమ్మ, లింగమ్మ, నవ్య, మౌనిక, సుజాత, రత్నబాయి తదితరులు పాల్గొన్నారు...



# దండు మల్కాపురంలో శ్రీ రామలింగేశ్వర ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

**చౌటుప్పల్,ఏప్రిల్ 4,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం,జాతర సందర్భంగా శనివారం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్న కన్నుల పండుగగా నిర్వహించారు . ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తులు కనులారా వీక్షించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ధ్వజస్థంభ దాతగా ముందుకు వచ్చిన నెల్లికంటి హరిప్రసాద్ కి అలాగే అన్నదాన కార్యక్రమం దాతగా సహకరించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల నాలుగో తేదీ శనివారం నుండి 7 వ తేదీ మంగళవారం రోజు వరకు జరిగే కల్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాలను ఆగంరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు,అందరూ పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయగలరని కోరారు. ఈ వెడుకలో శ్రీ రామలింగేశ్వర దేవాలయం ధర్మకర్తలు దౌడి లింగస్వామి, సిల్వేరు శంకర్,జెల్లిపోతుల అకిల మహేందర్, ఎల్లంకి లింగచారి,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కు కోటపల్లి నేతల అభినందనలు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 4(క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సంధ్యారాణిని శనివారం కోటపల్లి మండల సోషల్ మీడియా విభాగం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను వారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. చెన్నూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్‌తో కలిసి చైర్మన్‌కు శాలువా కప్పి సత్కరించారు. సంధ్యారాణి ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా విభాగం నాయకులు బాపు నాయక్, రాజ్ కుమార్ యాదవ్, ఆకుదారి చందు, సంపత్ కుమార్, గారే రాజేష్, దుర్గం తిరుపతి, ప్రకాష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయండి: సిర్పంగి స్వామి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఏప్రిల్ 11 వ తేదీన రామన్నపేటలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు. శనివారం సుంకిశాల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదుకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మిక సంఘాలు,వామపక్ష పార్టీల,అనేక పోరాటాల ఫలితంగా ఏర్పడిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు విబిజి రామ్ జి అనే పేరుతో నూతన చట్టాన్ని ఏర్పాటు చేసి కూలీలకు పని అడిగే హక్కు లేకుండా రాష్ట్రాలుముందస్తుగా కేంద్రానికి నిధులు చెల్లిస్తేనే పనులు తిరిగి కల్పిస్తామని చట్టం చేసిందన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న రాష్ట్రాలపై మరింత భారాన్నివేస్తూ ఈ పేరుతో కూలీలకు పనులు కల్పించకుండా కుట్రలు చేస్తుందని కూలీలందరూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మే 18,19 తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభల జయప్రదం కోరుతూ ఏప్రిల్ 11 వ తేదీన రామన్నపేటలో వ్యవసాయ కార్మిక సంఘం సన్నాక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు జిల్లా కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, నాయకులు నార్కట్పల్లి ఎల్లయ్య,రాములు, లక్ష్మమ్మ, దేశపాక మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రన్ ఫర్ జీసస్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండగలను పురస్కరించుకొని కల్వకుర్తి క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్ కల్వకుర్తి పట్టణంలో అన్ని సంఘాల పాస్టర్లు నాయకుల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానవాళి రక్షణ కోసం జీసస్ ఈ లోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని ప్రేమ కరుణ భావాలతో మెలగాలని సేవతో ఉండాలని చెప్పిన కరుణామయుడన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఎంబి చర్చి నుంచి ప్రారంభమైన ఈ రన్ ఫర్ జీసస్ మహబూబ్ నగర్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా, కూరగాయల మార్కెట్ బస్టాండ్ నుంచి ఎంబి చర్చి వరకు చేరుకుంది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, వివిధ సంఘాల పాస్టర్స్, నిర్వహణ కమిటీ సభ్యులు నేరటి రవి, నందు , యోహాను, శ్రీకాంత్, చింటు, జాయ్, అనేక చర్చల నుంచి క్రైస్తవులు వందలాది మంది పాల్గొన్నారు.

# అందుబాటులో వైద్యం ప్రభుత్వాల బాధ్యత

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్రనాథ్, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. ఆరోగ్యం శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక అంశాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. దీనిలో ఒక శారీరక రుగ్మతలకు మాత్రమే డాక్టర్లు వైద్యం అందిస్తారని చెప్పారు. మిగతా అంశాలు ప్రభుత్వాల తీరుపై ఆధారపడి ఉంటాయని అన్నారు. బీపీ, షుగర్ నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు దశాబ్ద కాలం పూర్తవుతున్న సందర్భంగా బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బీవీకే) - సీపీఐ (ఎం) ఖమ్మం 2 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు సభలో ముఖ్య ఉపన్యాసం చేశారు. వీవీసీ సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త భీమనాదుల పుల్లారావు, డాక్టర్ చీకటి భారవి, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తదితరులు ఈ క్యాంపునకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### పవిత్రమైన వృత్తులు వ్యాపారీకరణ

ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ రవీంద్రనాథ్, సుదర్శన్ రావు మాట్లాడారు. పవిత్రమైన వృత్తులన్నీ వ్యాపారీకరించబడతాయని కారల్ మార్క్స్ చెప్పినట్టుగానే వైద్యం ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. 80 శాతం వైద్యం కార్పొరేట్, ప్రైవేట్ చేతుల్లో ఉండగా 20% మాత్రమే ప్రభుత్వ ఆధీనంలో ఉందని అన్నారు. ఫార్మా పరిశ్రమ అంతా ప్రైవేటు, విదేశీ కంపెనీల చేతుల్లో ఉందన్నారు. కేవలం 18 శాతం మందులపై మాత్రమే ప్రభుత్వ నియంత్రణ ఉందని తెలిపారు. ఫార్మా కంపెనీలకు ప్రయోజనాలు చేకూరుస్తూ 9000 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో పొందడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఆకలి సూచీలో ప్రపంచంలోనే 123 దేశాల్లో ఇండియా 102 వ స్థానంలో ఉందనే విషయాన్ని గ్రహించాలన్నారు. స్థూల ఆదాయంలో .5% మాత్రమే వైద్యంపై ఖర్చు చేస్తున్నారంటే అవమానకరం అన్నారు. ప్రతి లక్ష మందిలో చైనాలో 29 ప్రసూతి మరణాలు సంభవిస్తుంటే. ..దేశంలో 145 చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. సీపీఐ(ఎం) అధికారంలో ఉన్న కేరళలో వెయ్యి మందికి 5 శిశు మరణాలు చోటు చేసుకుంటుంటే బిజెపి పాలిత రాష్ట్రాలు మధ్యప్రదేశ్, యూపీల్లో 36 మంది చనిపోతున్నారని తెలిపారు. రూ. 100 ఫీజు తో నెలకు సరిపడా మందులు అందిస్తూ పదేళ్లుగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆరోగ్య రంగహౌస్ కమిటీ సభ్యుడిగా దివంగత ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు పేదలకందే వైద్య సేవలపై చూపించిన శ్రద్ధను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



### బీవీకే- సీపీఐ (ఎం) టూ టౌన్ కమిటీ పదేళ్ల వైద్య శిబిరం

సభ ప్రారంభానికి ముందు సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ బీవీకే- సీపీఐ (ఎం) టూ టౌన్ కమిటీ పదేళ్ల హెల్త్ క్యాంపు ప్రస్థానాన్ని క్లుప్తంగా వివరించారు. ప్రతినెలా మొదటి శనివారం నిర్వహించే ఈ మెడికల్ క్యాంపుకు మొదట్లో 40-50 మంది హాజరయ్యేవారని, ఇప్పుడు 500 మందికి పైగా వస్తున్నారని తెలిపారు. పేదలు మధ్య తరగతికి అందుబాటులో ఉండేలా ఈ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. రూ. 3వేలకు పైగా ఖర్చు అయ్యే బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల మందులను కేవలం రూ. 100కు అందిస్తున్నట్లుగా తెలిపారు. పక్షవాతం, కార్డియాలజీ, కిడ్నీ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ టెస్టులు ఇలా విభాగాల వారీ వైద్య సేవలకు ఈ శిబిరం వేదికైందని వివరించారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రముఖులు, పార్టీ శ్రేణులు అందిస్తున్న సహాయ సహకారాలతో పది ఏండ్లుగా ఈ హెల్త్ క్యాంపు ను కొనసాగిస్తున్నామని అన్నారు. పదేండ్ల సందర్భంగా 7, 8 విభాగాలకు సంబంధించిన వైద్య సేవల కోసం ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. చివరగా ఈ వైద్య శిబిరానికి సహకరిస్తున్న దాతలు వివిసి రాజా, కురువెళ్ల ప్రవీణ్, భీమనాదుల పుల్లారావు, డాక్టర్లు చీకటి భారవి, రవీంద్రనాథ్, రంగారావు, సుబ్బారావుతో పాటు మెగా హెల్త్ క్యాంపు నిర్వహణకు హాజరైన డాక్టర్లను సన్మానించారు. బీవీకే వైస్ చైర్మన్ యలమద్ది శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ పేర్ల హర్ష తేజ, సీనియర్ డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, కిడ్నీ స్పెషలిస్ట్ యలమూడి మనోజ్, డాక్టర్ రావెళ్ళ రంజిత్, కంటి వైద్య నిపుణులు అడప జయశ్రీ, చెస్ట్ స్పెషలిస్ట్ యమున, డాక్టర్ రజిత, స్కిన్ స్పెషలిస్ట్ శ్రీలేఖ, క్యాన్సర్ స్పెషలిస్ట్ రావూరి హర్ష, డాక్టర్ వినీషా, తన్మయి, రంగారావు, సురేష్ తో పాటు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్, మెరుగు సత్యనారాయణ, బోడపట్ల సుదర్శన్, పొన్నం వెంకటేశ్వరరావు, పారుపల్లి ఝాన్సీ, ఎం. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ఏప్రిల్ 4:** ఫీజు రీయింబర్స్మెంట్ పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరమని,తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయడంలో ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయని జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు మాట్లాడుతూ... విద్యార్థుల విద్యా భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయని,విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల్లో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు అనేక రోజులుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఫీజు బకాయిలు విడుదల చేస్తామని గడువులు పెడుతూ కాలం గడుపుతున్నాయి, కానీ నిధులు మాత్రం రిలీజ్ చేయడం లేదని ఆవేదన వెల్లుబుచ్చారు. సహజంగా ప్రభుత్వాలు తమ బాధ్యత విస్మరించిన సందర్భంలో కోర్టులు ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యహరించేలాగా ఆదేశాలు ఇస్తుంటాయని కానీ ఇక్కడ మాత్రం విద్యార్థులపై భారం కలిగించేలా తాజా ఆదేశాలు ఉన్నాయని, తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఇటీవల ఇచ్చిన (ఏప్రిల్ 03 ) తాజా తీర్పు విద్యార్థులలో గందరగోళం కలిగించిందని, ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తానని వాగ్దానం చేసిన ఫీజు రీయింబర్స్ ప్రభుత్వం ఇవ్వకపోతే ముందస్తుగా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవడానికి ప్రవైట్ కలశాల యాజమాన్యాలకు అనుమతి ఇవ్వడం అంటే పేద విద్యార్థుల విద్యపై భారం మోపడమే అవుతుందని విమర్శించారు.





# ఘనంగా రన్ ఫర్ జీసస్ ప్రపంచ శాంతి ర్యాలీ

**ర్యాలీని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రపంచ శాంతి కోసం ఖమ్మం పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం కో ఆర్డినేటర్ చల్లగుండ్ల రమేష్ బాబు మరియు ఆహ్వాన కమిటీ సభ్యులు పి.జేకర్యా , సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆఫీసు ఇంచార్జీ దయాకర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించినారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ,యేసు ప్రభువు ఇచ్చే శాంతి మన దేశానికి కావాలి అని కోరుతు ఉన్న క్రైస్తవులను అభినందిస్తూ మేము ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని అన్నారు . మరో అతిథి కతోలిక బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మానవాళికి యేసు మాత్రమే శాంతి అని మానవులంతా యేసు ఇచ్చే శాంతిని కోరుతూ కలిసి మెలిసి ఉండాలని కోరారు . కమిటీ సభ్యులు జేకర్యా , సత్యం ఖమ్మం పట్టణం లో క్రైస్తవులంత సమైక్యత కలిగి వేలాది మంది ప్రజలు తరలి వచ్చి శాంతి ర్యాలీలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . క్రైస్తవ రాజకీయ నాయకులు పల్లా రాజశేఖర్ ( సిఎస్ఐ పీస్ కమిటీ చైర్మన్ ) , బొమ్మెర రామ్మూర్తి ( ఖమ్మం జిల్లా క్రైస్తవ నాయకులు ) పాల్గొని ప్రజలు శాంతి కలిగి మత సామరస్యంను కాపాడాలని వ్యక్తపరిచినారు .పలువురు క్రైస్తవ పెద్దలు , నాయకులు పాల్గొని ప్రపంచ శాంతి కోసం ప్రార్దనలు చేశారు . ఈ కార్యక్రమంలో పట్టణ మరియు రఘునాథ పాలెం, పాలేరు నియోజకవర్గం, ఖమ్మం రూరల్ మండలం నుండి ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు . ఈ ర్యాలీ వేల మందితో పెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ కాలేజ్ గ్రౌండ్ వరకు కొనసాగింది . ఈ కార్యక్రమములో నిర్వహణ కమిటీ సభ్యులు ఆర్.సి.యం చర్చి జనరల్ సెక్రటరీ ఫాదర్ శౌరి ఏర్పుల ప్రభాకర్ రావు (హెబ్రోన్ చర్చి ఎల్డర్) పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లు కొమ్ము బాబురావు పాల్ సంజీవరావు రమేష్ పాల్ నేలాల బాలస్వామి (సుజనరాయ్ మినిస్ట్రీస్) బి వి రత్నం (పాలేరు అధ్యక్షులు ) సామ్యూల్ పిన్ని చిన్ని డేవిడ్ జీవ రత్నం సుందర్ రావు సంతోష్ కుమార్ అబ్రాహాము ఫాదర్ ఐజెక్ విజయ్ ప్రసాద్ యోహాను విలియం కెరీ సురేష్ రవి కిరణ్ శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు .

# దళారుల పాలవుతున్న రైతుల కష్టం..!

**కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టీడీపీ డిమాండ్**

**టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి**

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ సూపర్డెంట్ సురేందర్ రెడ్డి కి అందించారు.అనంతరం వారు మాట్లాడారు యాసంగి కోతలు ప్రారంభమై 20 నుంచి 40% వరకు వరి కోతలు కోయడం అయిపోయాయని , అయినప్పటికీ ఇప్పటివరకు కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇదే అదునుగా భావించి మధ్య దళారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మద్దతు ధర వెంటనే అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ



అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ , పార్టీ సీనియర్ నాయకులు ఎం వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్..



**సెక్యులరిజం ముసుగులో హిందుత్వాన్ని కించపరచడం కాంగ్రెస్ కు ఫ్యాషన్ అయింది.**

**బిజెపి జిల్లా నాయకులు నలువాల తిరుపతి,మర్రిపెల్లి సత్యమ్.**

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** కులం, మతం, దేవుడంటూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిందని శ్రీరామచంద్రుడు ఏమైనా బిజెపి సొత్తా ఆయన బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకున్నాడా అంటూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.సెక్యూలరిజం ముసుగులో హిందూ ధర్మాన్ని హిందూ దేవి దేవతలను విమర్శించడం కాంగ్రెస్ నాయకులకు ఫ్యాషన్ అయిందని హిందుత్వాన్ని ఎవరు విమర్శించిన సహించేది లేదని హెచ్చరించారు.ఇటీవల పీసీసీ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా మానకొండూర్ ఎమ్మెల్యే వేదమంత్రోచ్చరణల మధ్య ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బ్రాహ్మణులు చదివిన వేద మంత్రాలు లంజకొడుక, లమిడికొడుక అన్నట్లు ఉన్నాయని

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీశాయని అన్నారు. హిందువుల ఓట్లతో గెలిచి హిందువుల మనోభాలను దెబ్బతీసిన కాంగ్రెస్ నాయకులు భేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు.ఇటీవల హైదరాబాదులో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి కూడా హిందూమతంలో పెండ్లి కానోల్లకు ఒక దేవుడు మందు తాగే వాళ్లకు ఎల్లమ్మ, పోచమ్మ రెండు పెళ్లిళ్లు చేసుకుంటునోళ్లకు మరో దేవుడు కల్లు,కోడి తినేటోల్లకు ఇంకో దేవుడు అంటూ కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడి కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని నిరూపించుకున్నారని ఎద్దేవా చేశారు. హిందువుల ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి గొడ్డు మాంసం,పంది మాంసం తినే వారి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. హిందూ సంప్రదాయ పెళ్లిల్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి చారు ఔరత్ చాలిస్ బచ్చే అనే వాళ్ల గురించి మరియు స్వేచ్ఛ పేరుతో విచ్చలవిడి శృంగారాన్ని ప్రోత్సహించి కాంట్రాక్టు వివాహాలు చేసుకునే మతాల గురించి ఎందుకు మాట్లాడలేదని సెక్యులరిజం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో పార్లమెంట్ సాక్షిగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ హిందూ దేవి దేవతలు హింసవాదులని అందుకే త్రిశూలం,శంకు,చక్రం, ఖడ్గం లాంటి ఆయుధాలు కలిగి ఉన్నారని చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలు మరచిపోకముందే పీసీసీ అధ్యక్షులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అన్నారు. గత ముఖ్యమంత్రి హిందూ గాల్లు, బొందుగాల్లు అన్నందుకు హిందువులు బొంద పెట్టారని హిందువులు సౌమ్యులు అమాయకులు అని ఏది మాట్లాడిన చెల్లుతుందన్న ధోరణిలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని హిందువులు పాతాలంలోకి పాతిపెట్టి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు.రామ మందిర నిర్మాణాన్ని సుప్రీం కోర్టులో అడ్డుకొని రాముని ఆస్థిత్వాన్ని ప్రశ్నించి ఆధారాలు చూపమని అడిగింది కాంగ్రెస్ పార్టీకి చెందిన న్యాయవాదులే అన్న విషయం పీసీసీ అధ్యక్షుడు తెలుసుకోవాలని అన్నారు.రాముడు బిజెపి పార్టీ అంతర్జాతీయ అధ్యక్షులు అని హనుమంతుడు అంతర్జాతీయ యువమోర్చ అధ్యక్షులు అని సీతామాత అంతర్జాతీయ మహిళా మోర్చా అధ్యక్షులు అని అన్నారు.బిజెపి హామీల గురించి అడిగే ముందు ఆరు గ్యారంటీల అమలు గురించి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు.తెలంగాణాలో ఎన్నికల సంఘం చెప్పట్టిన ప్రత్యేక సమగ్ర సవరణతో కాంగ్రెస్ ఓటుంబ్యాంక్ కోల్పోతుందన్న బాధలో ఎన్నికల సంఘాన్ని నిందించడం సరికాదన్నారు.ఈసమావేశంలో బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్,జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు ఇట్నేని రమేష్ తదితరులు పాల్గొన్నారు..



## చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం అందించాలి

**-కౌన్సిలర్ నాజియా మక్బూల్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే వారికి పౌష్టికాహారం అందించడం ఎంతో ఆవశ్యకమని కల్వకుర్తి 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ అన్నారు. 5ఏండ్ల లోపు చిన్నారులకు అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా తినిపించాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. శనివారం 18వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారుల తల్లిదండ్రులకు గుడ్లు, పాలు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలను బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశావర్కర్లతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ గారి క్యాంపు కార్యాలయంపైన కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని మండల అధ్యక్షుడు అవారి చందు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనతో రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవు అనడానికి నిదర్శనమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడైన కేసీఆర్ గారి కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవంపై దాడి చేసినట్టేనని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి జరగడం అత్యంత ఆందోళనకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారని మండిపడ్డారు. మొన్నటికి మొన్న క్యాతనపల్లి లో మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మీద దాడి చేయడం. ఈరోజు ఏకంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం మీద దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు అని అన్నారు. తెలంగాణ ప్రజలు త్వరలోనే ఇలాంటి వాటికి తగిన బుద్ధి చెపుతారని అన్నారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పిరికిపంద చర్య..

**సీఎం రేవంత్ రెడ్డి పై శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం..**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పై శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిరికిపందల్లా దాడి చేసారని, తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చేశారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ సన్నాసుల్లారా, మీ చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు అని హెచ్చరించారు. గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిడుతున్నారు, మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే



ఉన్నాయి అన్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని చెప్పారు. ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా వున్నారు అని తెలంగాణ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## హోప్ ఫౌండేషన్ సేవలు భేష్...

**చందా నగర్ క్రైమ్ మిర్రర్ :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభిమానులు అభినందనలు తెలిపారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 178వ వారం అన్న ప్రసాదం హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చూసుకుంటున్నారని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు... ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎవరైనా బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి అనుకుంటే ఇకపై పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేదని.. 100కు కాల్ చేస్తే పోలీసులే బాధితుని వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేస్తారని డి.ఎస్.పి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా అమల్లోకి వచ్చిన సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ విధానాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బాధితులపై లైంగిక దాడులు కానీ, హత్యలు, దాడి చేయడం, చిన్న పిల్లలపై, మహిళలపై జరిగే నేరాలు, అట్రాసిటీ కేసులు గురించి, వికలాంగులు, మహిళలు, చిన్నపిల్లలు ఎవరైనా నేరం గురించి పోలీస్ స్టేషన్ కి రాలేని వారు 100కు డయల్ చేస్తే పోలీసులు బాధితుని ఇంటి వద్దకు వచ్చి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ ఏడాది జనవరి నెల నుంచి ఇప్పటి వరకు కల్వకుర్తి డివిజన్ పరిధిలో ఐదుగురు బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి పిర్యాదు స్వీకరించి కేసులు నమోదు చేయడం జరిగిందని డి.ఎస్.పి వెంకట్ రెడ్డి తెలిపారు.

## అలరించిన వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఎస్ వి జి కళావర్షిణి డాన్స్ ఇన్స్టిట్యూట్ నాట్య గురువు శ్రీమతి సంధ్య రాణి కోసూరు శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. పుష్పాంజలి, అలరిపు, గణేశా కౌతం, శారద శ్యామా శ్యామలే, దశావతారం, అష్ట లక్ష్మి, శ్యామలే మీనాక్షి, నటేశ కౌతం, సతులారా చూడరు, కృష్ణ తిల్లాన, బృందావన తిల్లాన అంశాలను కళాకారులూ పావని, జ్యోతి స్వరూప్, హవీష్, కళ్యాణి, శిరీష, కౌటిల్య, నిర్విఙ్ఞా, అనిష్క, చారిత్రిక, హంసిక, జోషిత, పర్ణిక,



శ్రీహంసిని , తరుణీ, కార్తీక, ఆద్య, ప్రణవి, రుత్విక, శ్రీనిక, ఖుషి, ఇషితా, రోజా, లిఖిత, అద్వైత, అభిజ్ఞ, మనస్విని, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువర్యులు ప్రొఫెసర్ శ్రీ రుద్రవరం సుధాకర్ గారు మరియు డాక్టర్ రత్నశ్రీ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# సెక్యూరిటీ గార్డులను విధులకు తీసుకోవాలి

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్**



**మందమర్రి టౌన్ ఏప్రిల్ 04 క్రైమ్ మిర్రర్:** టెండర్ పేరుతో కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేస్తామంటే సహించేది లేదనీ కొత్త టెండర్ పిలిచి, కార్మికులకు డ్యూటీలను కల్పించాలని ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తున్నామనీ శనివారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు సంబంధించిన టెండర్ గడువు ముగిసి నెల రోజులు గడిచిపోతున్న,నేటికీ కొత్త టెండర్ పిలవకపోవడంతో దాని పైనే ఆధారపడిన దాదాపు 213 కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి అన్నారు. దీనిపై అధికారులను పలుమార్లు కలిసిన రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తూ కార్మికులను ఆశ పెట్టడమే తప్పు,కార్మికులకు న్యాయం చేసే పద్ధతిలో అధికారులు వ్యవహరించడం లేదని తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో ఉపాధి పొందే కార్మికుల విషయంలో నిర్లక్ష్యమే ప్రధాన కారణమా? లేకుంటే వారిని తొలగించేందుకే ఈ జాప్యం చేస్తున్నారా అనేది కార్మికుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయనారు.గత నెల రోజులుగా ఉపాధి లేక కార్మికులు ఆర్థికంగా,మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా ఏరియా జిఎందినిపై స్పందించి, కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరినీ వెంటనే విధిలోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరుకుంటున్నాం పేర్కొన్నారు.కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరిని విధిలోకి తీసుకోవాలని ఆరవ తేదీ సోమవారం నుండి నిరసన, ఆందోళనలకు సైతం పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల సాధనకై నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయండి

**- కొండమడుగు నర్సింహ పిలుపు**



**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 04(క్రైమ్ మిర్రర్):** మూసీ విషపు నీళ్లకు బదులుగా గోదావరి జలాలు అందించాలని కోరుతూ ఈనెల 6 తేదీ సోమవారం రోజు ఉదయం 10 గంటలకు పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న జిల్లా సదస్సులో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన - గోదావరి జలాల పోరాట వేదిక జిల్లా కో- కన్వీనర్ కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. శనివారం పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయపల్లి గ్రామంలో ఈనెల 6, 7 తేదీలలో పోచంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంఘం భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా 6 వ తేదీన పోచంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న " మూసీ ప్రక్షాళన - గోదావరి జలాల సాధన " సదస్సును జయప్రదం చేయాలని నిర్వహిస్తున్న ఆటో ప్రచార జాతను ప్రారంభించిన అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మూసీ విషపు జలాలతో పోచంపల్లి ప్రాంతం రానున్న కాలంలో ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. పాలకులు మారిన మూసీ ప్రాంత ప్రజల బతుకులు మాత్రం మారలేదని అన్నారు. అధికారం కోసం హడావుడి చేసి మాయ మాటలు చెప్పి మూసీని ప్రక్షాళన చేస్తామని, పరిశ్రమల నుండి వెదజల్లుతున్న విషపు కాలుష్యాన్ని అరికడతామని చెప్పి ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత పట్టించుకునే నాథుడే లేదని విమర్శించారు. మూసీ విషపు జలాలతో రైతులు, వ్యవసాయ, కూలీలు, వృత్తిదారులు పడుతున్న బాధలు అంతా ఇంత కాదని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ తమ ప్రాణాలను అరిచేతుల చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కున జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మూసీ ప్రాంత ప్రజలకు విషపు నీళ్ల వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్ కారకాలు, కిడ్నీ పెయిన్స్, మోకాళ్ల నొప్పులు, జుట్టు ఊడిపోవడం లాంటి అనేక రకాల జబ్బులకు గురవుతున్నారని తెలిపారు. మూసీ విషపు నీళ్లకు బదులుగా గోదావరి జలాలు ఈ ప్రాంతానికి అందించినప్పుడే అన్ని సమస్యలు పరిష్కారం మౌతాయని అన్నారు. గోదావరి జలాల సాధన కోసం సోమవారం నిర్వహిస్తున్న సదస్సులో అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, రైతు సంఘం పట్టణ నాయకులు బుగ్గ లక్ష్మయ్య, గ్రామ రైతు సంఘం నాయకులు భాత్క బిక్షపతి, పగిళ్ల గంగారెడ్డి, చుక్క జంగయ్య, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ప్రజా సేవలు కొనసాగిస్తాను : ఓర్సు స్వామి కుమార్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఓర్సు స్వామికుమార్ కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చి తన సొంత ఎజెండాతో ప్రజాసేవను కొనసాగిస్తానని ఓర్సు స్వామికుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన నేను పార్టీలకతీతంగా ప్రజాసేవలో కొనసాగాలనుకున్నానని ఇది నా సొంత నిర్ణయమని ఇందులో ఎలాంటి ఒత్తిడి లేదని భవిష్యత్తులో ఎన్జీవో స్వచ్ఛంద సేవా ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని అంతేకాకుండా ఆపదలో ఉన్న ప్రజానీకానికి తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఓర్సు స్వామి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.




# వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాజుద్దీన్ కుటుంబానికి పరామర్శ...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం చందోలికి చెందిన సీనియర్ క్రీడాకారుడు, వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాజుద్దీన్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. చందోలి గ్రామానికి చేరుకున్న పలువురు, క్రీడాకారులు వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ కన్న రమేష్, జగిత్యాల జిల్లా సెక్రెటరీ గురజాల బుచ్చిరెడ్డి, గొల్లపల్లి మండల అధ్యక్షులు మండల జగన్, పెగడపల్లికి చెందిన సీనియర్ క్రీడాకారుడు తిరుపతి, ధర్మారం మండలం కమ్మరి ఖాన్ పేట్ కు చెందిన శీను, అలాగే గొల్లపల్లి మండల క్రీడాకారులు మహేందర్, శ్రావణ్ తదితరులు ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# మియాపూర్ డిప్యూటీ కమిషనర్ కి వీధిదీపాల కోసం బీజేపీ నేతల వినతి పత్రం..

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ సర్కిల్ కార్యాలయం లో హెచ్ఎంటి నుండి జెపి నగర్ వరకు మెయిన్ రోడ్‌లో వీధి దీపాలు ఏర్పాటు చేయవలసిందిగా మియాపూర్ సర్కిల్ పరిధిలోని హెచ్ఎంటి నుండి జెపి నగర్ వరకు ఉన్న ప్రధాన రహదారిలో వీధి దీపాలు తగిన విధంగా లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణించే పాదచారులు, వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు భద్రతా సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. అందువల్ల, పై పేర్కొన్న రహదారిలో అవసరమైన ప్రదేశాల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయించి, పనిచేయని దీపాలను తక్షణమే మరమ్మతులు చేయించవలసిందిగా మనవి చేస్తూ వినతి పత్రం సమర్పించారు అలాగే పెద్దవి (హైమాస్ట్) వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయించవలసిందిగా కోరారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీఉమ్మడి మియాపూర్ డివిజన్ తరపున ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు, సీనియర్ బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్,సీనియర్ బిజెపి నాయకులు జాజార శ్రీనివాస్ లు పాల్గొన్నారు



# తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక



**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ :** తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.హుజూర్ నగర్ పట్టణము లోని వర్తక సంఘ భవనం నందు ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్రయ్య హాజరయ్యారు.వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క టెక్నీషియన్ బిఓసి కార్డును కలిగి ఉండాలని వృత్తి పట్ల నిబద్ధత పనిచేయాలని వారు తెలియజేశారు.జిల్లా అధ్యక్షులు తోట శ్రావణ్ మాట్లాడుతూ ప్రతి ఎలక్ట్రిషన్ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ పాలసీని కలిగి ఉండాలని పనిచేసే ప్రాంతాలలో వివేకం కలిగి పని చేయాలని వారు తెలియజేశారు. నూతన కమిటీ మాట్లాడుతూ మన యూనియన్ కరోనా సమయంలో ఎంతోమందికి సాయం సహకారాలు అందించారు అని అనేక సామాజిక కార్యక్రమాలు చేసాము కాబట్టి ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ ఐక్యతతో ముందుకు సాగాలని వారు తెలియజేశారు. ప్రతి ఒక్క టెక్నీషియన్ ప్రతినెల మీయొక్క సభ్యత్వం కట్టాలని యూనియన్ పట్ల నియమ నిబద్ధతతో పనిచేయాలని వారు తెలియజేశారు. ప్రతి ఒక్క టెక్నీషియన్ బాధ్యత తో ముందుకు సాగాలని ఇది ఒక కుటుంబంలా భావించాలని వారు తెలియజేశారు. ప్రతి ఒక్క టెక్నీషియన్ నాది అనుకుంటే ఎంతవరకైనా మనం వెళ్లొచ్చు అని ప్రతి ఒక్కరు ఇది నా బాధ్యత అనుకుని మనందరం ఐక్యతతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు .అనంతరం నూతన కమిటీని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ , మండల అధ్యక్షులు సైదులు , ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి సైదులు , ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎర్నిని కుసుమ బాబు



**కోదాడ ఏప్రిల్ 04 ( క్రైమ్ మిర్రర్ ):** యేసు ప్రభువువారి ఈస్టర్ పండుగ సందర్భంగా కోదాడ పట్టణంలో కోదాడ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య పాస్టర్ ఆర్గనైజేషన్ తో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ శ్రీమతి కుసుమ బాబు హాజరై యేసుక్రీస్తు పండుగలు పట్టణంలో ఎంతో శాంతియుతంగా క్రైస్తవులు జరుపుకుంటారని ఈ ర్యాలీ ఏసుప్రభు వారు మరణించి తిరిగి లేచిన సందర్భంగా క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో వీధుల్లో పరిగెడుతూ నినాదాలతో దేవుని స్తుతిస్తారని కొనియాడారు. మరియు జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు పాల్గొని ప్రపంచవంతటా క్రైస్తవులు జరుపుకునే అతిపెద్ద పండుగ గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండుగలు అని ఇవి ఎంతో శాంతియుతంగా క్రైస్తవులు జరుపుకుంటారని సర్వమానవారికి ఏసుప్రభు రక్షకుడిగా మానవాళి పాపం కొరకు చనిపోయి తిరిగి లేచాడని కొనియాడారు. ఆరు మండలాల నుంచి ప్రజలు తండోపతండాలుగా పాల్గొని ఏసుప్రభు కొరకు పరుగు అని నినాదం చేస్తూ ఎంతో ఉత్సాహంగా పరుగులు తీశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ కోర్ కమిటీ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ శ్రావణ్ కుమార్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రెవ డాక్టర్ యేసయ్య కోర్ కమిటీ వర్కింగ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ గుడిబండ ఏసయ్య నియోజకవర్గ ప్రెసిడెంట్ బ్రదర్ రామారావు, టౌన్ ప్రెసిడెంట్ సైమన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాస్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ సెక్రెటరీ కొర్నేలీ యూత్ ప్రెసిడెంట్ సురేష్ పంది తీర్థతయ్య రాంబాబు పోలు చారి అనంతగిరి ప్రెసిడెంట్ రాజేష్ మోతె ప్రెసిడెంట్ లాజర్ నల్గొండ ప్రెసిడెంట్ గాబ్రియల్ ఇంకా స్త్రీలు పురుషులు యువనస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేశారు.

# వరి పంటను ట్రాక్టర్ తో నాశనం చేశారంటూ రైతు ఆవేదన

**పురుగుల మందు డబ్బాతో రైతుల ఆందోళన**

**28 ఏళ్లగా పరిష్కారం కానీ భూ వివాదం**

**కోదాడ ఏప్రిల్ 04 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి, మల్లు యేసు రెడ్డి , వారి కుటుంబ సభ్యులు పురుగుల మందు డబ్బాతో ఆందోళనకు దిగారు.శ్రీరంగాపురం గ్రామ శివారులో తాము సాగు చేసుకుంటున్న మూడు ఎకరాల పొలంలో చేతికొచ్చిన పంటను అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్తో తొక్కించారని వారు ఆరోపించారు.ఈ ఘటన లో వెనుక బిక్షమా రెడ్డి ఉన్నాడని పేర్కొంటూ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా పంటను నాశనం చేశాడని బాధిత రైతులు వాపోయారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మరో రెండు రోజుల్లో చేతికొచ్చే పొలాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు పురుగుల మందు డబ్బాల తో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పుడు చేతికి వచ్చిన పంట పొలాన్నే తొక్కించారు ఎవరూ లేని సమయంలో మాపై కూడా దాడులు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పంట పొలాన్ని ట్రాక్టర్లతో తొక్కించిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# అక్షర అమృత చలివేంద్రం ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి నవీన్

**బద్దం వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా చౌడి గల్లీ చలివేంద్రం**

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో చౌడి గల్లి ఆధ్వర్యంలో కీ.శే బద్దం వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా అక్షర అమృత చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి నవీన్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎండ తీవ్రతకు వృద్ధులు ప్రజలు దాహానికి ఇబ్బంది పడకుండా ఇలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ చలివేంద్రంలో దాహార్తిని తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర అమృత చలివేంద్రం చౌడి గల్లీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేటలో శనివారం వాటర్ వర్క్స్ అధికారులు, స్థానికులతో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలు, కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, ఉన్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిలిచిపోకుండా కాల్వల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనుల నాణ్యతలో రాజీ పడకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని కోరారు. అధికారుల సమన్వయంతో బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీఎం హరి శంకర్, డీజీఎం నరేందర్, నాయుడు, షాలీం, సూపర్వైజర్లు, బస్తీ వాసులు హరి, ఈశ్వర్, రాజు ముదిరాజ్, శ్రీను, యాదయ్య, కృష్ణ, అశోక్, నాగేష్, లక్ష్మణ్, సూర్య కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

